# నేడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



నల్గొండ జిల్లా బ్యూరో

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఈనెల 17న, ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారని, అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని, దీంతోపాటు బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, అన్ని కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన తెలిపారు.


సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 17, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


# జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు. మతం కన్నా మానవత్వం ముఖ్యమని ఆయన అన్నారు. నల్గొండ జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, గడచిన 30 సంవత్సరాలలో జిల్లాలో ఎలాంటి చిన్న సంఘటనలు సైతం చోటు చేసుకోలేదని తెలిపారు. గతంలో లాగే ఈ సంవత్సరం సైతం వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన గణేష్ ఉత్సవ కమిటీలకు, యువతకు పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ ఒకటవ వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను జిల్లా అంతట సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి విఘ్నాలకు తావు లేకుండా నిమజ్జనం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు మతం కన్నా మానవత్వంతో పనిచేయాలని, పేదలను ఆదుకోవడమే మన ఆశయం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇదివరకే ఈద్గాను అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేస్తామని, అలాగే ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సైతం అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని, ముఖ్యంగా 2000 కోట్ల రూపాయలతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులకు త్వరలోనే కేంద్ర మంత్రి గడ్కరితో శంకుస్థాపన చేయించనున్నామని, 450 కోట్ల రూపాయలతో నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్ల వంటి పనులు జరుగుతున్నాయని ,పది లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 10 తాగు నీటి ట్యాంకులు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 5 తాగునీటి ట్యాంకులు స్లాబ్ దశకు చేరుకున్నాయని ,త్వరలోనే పనులు పూర్తయితాయని చెప్పారు. 2 సంవత్సరాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు, సిసి రోడ్లను పూర్తి చేస్తామన్నారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకుగాను హౌసింగ్ బోర్డ్ కి చెందిన 50 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, మరో 25 ఎకరాలలో 80 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పనులు త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అందరినీ కలుపుకుని నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలన్నారు. అంతేకాక జిల్లా వ్యాప్తంగా నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన ఉత్సవ కమిటీలకు అలాగే అధికారులు, యువతకు సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ,అలాగే గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగే చోట ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని,

మిగతా 2లో

# స్వర్ణగిరిలో స్వామి వారికి సుప్రభాత సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటే శ్వర స్వామిని ప్రాతఃకాలంలో అర్చకస్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సోమ వారం శ్రీ క్రోధినామ సంవత్సరం దక్షిణాయణం వర్ష ఋతువు భాద్రప ద మాసం శుక్ల పక్షత్రయోదశి. ఈ సందర్బంగా ఉదయం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణలతో పరిమళ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవత్సోవ మండపంలో అర్చక స్వామలు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి ఆశీస్సులను గైకొన్నారు.

# గణేష్ నిమజ్జనాలను ప్రశాంతగా నిర్వహించుకోవాలి

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడొద్దు

## రాచకొండ సీపీ సుధీర్ బాబు




బీబీనగర్, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రను భక్తిశ్రద్దలతో శాంతియుతంగా ప్రశాంతగా నిర్వహించుకోవాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు భక్తులను కోరారు. సోమవారం మండలకేంద్రంలోని పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి పోలీసులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అదేవిధంగా గణేష్ నిమజ్జనం సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీజేలకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు. ప్రతీ ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని అన్నారు. వారితో పాటు డీసీపీ రాజేష్‌చంద్ర, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రవికిరణ్ రెడ్డి, సీఐ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నిధులు మంజూరు చేయని ప్రభుత్వం.. అప్పుల పాలైన పంచాయతీ కార్యదర్శులు..!

## బదిలీతో ఖర్చు చేసిన డబ్బులపై ఆందోళన

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలో సర్పంచుల పదవి కాలం ముగిసిపోవడంతో ప్రత్యక్ష అధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు. ప్రత్యక్ష అధికారులు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పంచాయతీ పాలన నిర్వహిస్తున్నారు. అయితే అధికారులు పాలనకు ముందే పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీగా ఉన్నాయి. కేంద్రం, రాష్ట్రం ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రత్యక్ష పాలన మొక్కుబడిగా సాగుతుంది. ఫిబ్రవరి నెల నుంచి ప్రత్యక్ష అధికారుల పాలన నడుస్తుంది. పంచాయతీలకు కనీస అవసరాలు తీర్చే బాధ్యత కార్యదర్శులపై పడింది. నిధులు కొరతతో ఒక్కొ కార్యదర్శి లక్షల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టారు. పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడంతో ఖర్చు పెట్టిన డబ్బులను ఎలా రాబట్టుకోవాలో తెలియక

మిగతా 2లో



సూర్య



# మృతుడు బూడిద రవి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూరు ఎం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూడిది రవి అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందగా విషయాన్ని తెలుసుకొని మృతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయంను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న మండల బీఆరెస్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కోరే భిక్షపతి,గడ్డం దశరథ, సోలిపురం అరుణ, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, బీఆరెస్ నాయకులు ఎం.డి.అజీమ్, నాతి రాజు,సోలిపురం శ్రీనివాస్ రెడ్డి,కొల లక్ష్మయ్య, బోడిగె వెంకన్న,గుండేగాని సత్తయ్య, కొండపల్లి అబ్బసాయిలు,సామ శ్రీనివాస్ రెడ్డి,నాతి స్వామి, భిక్షపతి, గుండేగాని మల్లయ్య,బూడిది స్వామి, వెంకన్న, పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు



బూడిది రవి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుడు బూడిది రవి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య,నాయకులు గుండెగాని అయిలయ్య, బొబ్బల అంజి రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, పైల్ల దామోదర్ రెడ్డి,తవిటి రాములు, బబ్బూరి స్వామి, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, ఎలగందుల మహేష్, తొండల అనిల్, గుండెగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

అక్కడ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు 600 మంది పోలీసులు ,అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని, సీసీ కెమెరాలతో పాటు, డ్రోన్ కెమెరాలను సైతం వినియోగిస్తున్నామని, యువత ఎక్కడ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా నిమజ్జనం జరిగేందుకు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయకుమార్ ,వక్త అప్పల ప్రసాద్, చింత సాంబమూర్తి, శాంతి కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖలీమ్, ఆఫీస్, గోలీ మధుసూదన్ రెడ్డి, సంపత్, నాగం వర్షిత్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లాలో ప్రత్యేకించి నల్గొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డిఎస్పి, పోలీసు అధికారులు, ఆర్డీవో ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులను మంత్రి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, అబ్బగోని రమేష్ గౌడ్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఆర్ డి ఓ రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఉన్నారు.

# నిధులు మంజూరు చేయని ప్రభుత్వం.. అప్పుల పాలైన పంచాయతీ కార్యదర్శులు..!

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన చెందుతున్నారు.

***మూడు ఖాతాలు ఖాళీ..***

ప్రతి గ్రామపంచాయతీలో మూడు రకాల ఖాతాలు ఉన్నాయి. ఒకటి ఆస్తి పన్ను జమ చేసేందుకు ఉపయోగించే ఖాతా.గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు జరుగుతున్నా ఖర్చు నాలుగింతలు ఉండడంతో ఈ ఖాతా ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది.రెండో ఖాతా ఎస్ ఎస్ఎఫ్ సిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిధులు.గ్రాంట్లను జమ చేస్తారు.గత రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. ఈ రెండు ఖాతాల్లో జమ అయ్యే నిధులను ట్రెజరీ ద్వారా గ్రామపంచాయతీలు డ్రా చేసుకుంటారు. మూడో ఖాతా 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చెంసేదుకు ఉపయోగిస్తారు, కేంద్ర ప్రభుత్వం నేరుగా ఈ ఖాతా లోని ప్రతి రెండు నెలలకు ఒకసారి నిధులు మంజూరు చేస్తుంది.కేంద్ర నిబంధనల ప్రకారం ఈ నిధులను చేయాల్సి ఉంటుంది.కానీ నెలల నుంచి నిధులు మంజూరు కాలేదు. ప్రత్యక్ష పాలన నుంచి పంచాయతీలో నిధులు కొరత ఉంది జిపి నుంచి ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు డబ్బులు వేచిచూస్తున్నాం.ఎలాంటి కార్యక్రమాలకైనా కార్యదర్శులు జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నారు.బ్యాంకులో చెక్కులు కూడా పాస్ కావడంలేదు. ఇలా దాదాపు మేజర్ మైనర్ గ్రామపంచాయతీలలో లక్షకు పైగా ఖర్చు పెడుతున్నామంటూ పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సెక్రటరీలు మాట్లాడుతూ ట్రెజరీలో చెక్కులు వేసిన గాని ఫెయిల్ అవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# పరామర్శకు వెళ్లిన లెక్చరర్‌ని అవమానించడాన్ని ఖండిస్తున్న కట్టెల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సహచర లెక్చరర్ తండ్రి దశదిన కార్యక్రమాలకు మానవతా దృక్పథంతో సామాజిక స్పృహతో పరామర్శించడనికి వెళ్లిన లెక్చరర్స్ మీద అబండాలు వేయడం సరికాదు దీనిని మేం తీవ్రంగా ఖండిస్తున్నామని కట్టెల శివకుమార్ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షులు శనివారం కెపిఎం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో జరిగిన సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నాం ఎంతో సుహృద్భావ వాతావరణంలో సీనియర్ లెక్చరర్స్ సమయానికి క్లాసులు తీసుకుంటూ పిల్లలకు చక్కటి విద్యా బోధన అందిస్తున్న వారిపైన ఇలాంటి పత్రికల లో రాతలు రాయడం, వారిపైన అబండాలు మోపడం, ఇది తగదు....విద్యార్థులకు ఎప్పటికప్పుడు చక్కటి బోధన కార్యక్రమాలు తోటి చదువు చెబుతూ వాళ్లను అనేక రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్న కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ అధ్యాపకుల మీద అవాస్తవమైన మాటలు మాట్లాడడాన్ని విద్యార్థి సంఘ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.... 39 మంది లెక్చరర్స్ గాను రూల్ ప్రకారం 12 మంది 13 మంది లెక్చరర్స్ సెలవు పెట్టడానికి అవకాశం ఉంటది.... ఆ రోజు రెండవ శనివారం కావడం మధ్యాహ్నము పూట ఆటలకు సంబంధించిన సెషన్‌గా ఉన్నది... ఆ కళాశాలలో తోటి లెక్చరర్ తండ్రి చనిపోయిన సందర్భంగా పది రోజుల కార్యక్రమాన్ని సెలవు రోజే పెట్టుకోవాలని ఉద్దేశంతోటి రెండవ శనివారం నాడు వారు పది రోజుల దశదిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అకస్మాత్తుగా ప్రభుత్వం రెండవ శనివారాన్ని పని దినంగా మార్చడం వలన ఆ రోజు తప్పనిసరిగా కొద్దిమంది లెక్చరర్స్ తమ ఆప్తున్ని పలకరించడానికి తమ పై అధికారి అనుమతి తోటి వెళ్లడం జరిగింది. ఆరోజు మధ్యాహ్న సమయంలో ఏ అధికారి పర్మిషన్ లేకుండా కళాశాలలో ప్రవేశించి చేయడం జరిగింది... కాబట్టి ఇటువంటి వాటి పైన వచ్చిన వార్తలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం... లెక్చరర్స్ వారు సెలవు తీసుకునే హక్కు ఉంటుంది కాబట్టి ఆ కార్యక్రమాన్ని హాజరైన వారందరూ కూడా సెలవు పెట్టుకుని వెళ్లడం జరిగింది.... ప్రిన్సిపల్ కూడా సెలవును మంజూరు చేస్తూ వారికి %జూ% వేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే హక్కు ఉంటుంది డ్యూటీలో హాజరై వివిధ వ్యాపార కోణంలో రియల్ ఎస్టేట్ మరియు చిట్‌ఫండ్ ప్రైవేట్ కాలేజీ నడుపుతూ ఆ డ్యూటీలో సంతకం పెట్టి బయట తిరుగుతూ ఉన్నట్లయితే ప్రతి ఒక్కరు వారిని ప్రశ్నించే హక్కు ఉంటుంది మరియు వారి పైన జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి సస్పెండ్ చేసే అవకాశం కూడా ప్రతి ఒక్క వ్యక్తికి నాయకులకు ఉంటది కావున సహచర ఉద్యోగి తండ్రి గారి దశదిన కార్యక్రమానికి వెళ్లినందుకు కాలేజీకి నష్టం జరిగే విధంగా చేయకూడదని కాబట్టి ఇలాంటి అవాస్తవమైన రాతలను ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ నుండి మేము ఖండించడం జరుగుతుంది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పురమ శ్రీను ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి సోమవారం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, పోలేపాక చెమ్మయ్య, బైకాని ముత్యాలు, బండి రవికుమార్, రామచంద్రం, కసరబోయిన నరసింహ, మర్రి నాగరాజు, ఆవుల సత్యనారాయణ, కందాడి పాండురంగారెడ్డి, పురుమ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పురుమ



శ్రీనివాస్ అనారోగ్య కారణాలవల్ల ఆదివారం మరణించగా మృతుని కుటుంబాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సోమవారం పరామర్శించి మృతునికి నివాళి అర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కొణితాల కరుణాకర్ 3 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్య క్షులు బుర్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, దామెర అంజయ్య, బుర్ర శ్రీశైలం, సుంకిశాల పరమేష్, వేముల ఎట్టయ్య, పోలేపాక నరసింహ, ఐలపాక స్వామి, మర్రి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ సైదులును శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, మొగిలిపాక రమేష్, విష్ణు చారి, మహేష్, ఖాశీం, మచ్చేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కరంటోతు శ్రీను నాయక్

## సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్

సంస్థాన్‌నారాయణపురం, (మేజర్‌న్యూస్): కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా కరంటోతు శ్రీను నాయక్ నియామకం అయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. తన పై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రేస్ పార్టీ బలోపేతం కోసం మండల నాయకులతో కలసి మరింత కృషి చేస్తామని శ్రీను నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ, జక్కలి ఐలయ్య, గుత్తా ప్రేమ్ చందర్, కరంటోతు బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు, నిమజ్జనాలు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడెం గ్రామంలో శ్రీ కృష్ణ గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అఖిల భారత యాదవ మహా సభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని యాదవ్ అన్నప్రసాద కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవ ర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ యాదవ సంఘ మండల కమిటీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గజ్జి పాండు యాదవ్, మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య-మల్లేశ అన్నదానపోషకులు బండారు శంకరయ్య-జంగమ్మ, బండారు నర్సింహా-లలిత విగ్రహ దాత ఆకుల నర్సింహా-విజయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏముడల శంకర్, కడగంచి సంతోష కన్నేమోని శ్రీనివాస్, ఏముడల సాయికృష్ణ, జక్కలి మహేందర్, ఉషయ్య యాదవకురుమ బంధువులు పాల్గొన్నారు.

***శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో***



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, మాజీ ఎంపీటీసీ బోయ ఇందిర సంజీవ చేతులమీదుగా అన్నప్రాసద కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన పోషకులు సప్పిడి బుచ్చిరెడ్డి-రేణుక,సప్పిడి అంజిరెడ్డి-యాదమ్మ, సప్పిడి వెంకట్ రెడ్డి-లావణ్య, సప్పిడి లింగారెడ్డి-భార్గవి, సప్పిడి మల్లారెడ్డి-శ్వేత దంపతులచే అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు ఆనగంటి విష్ణుకాంత్, ఉపాధ్యక్షులు చినుకని యువరాజు, పల్చం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి అంతటి నరేష్, కోశాధికారి అంతటి కార్తీక్,సంస్కృతిక కార్యదర్శి పల్లె వెంకటేష్ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, చౌటుప్పల మండల బిజెపి అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు పాలకూర్ల జంగయ్య,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రవి,కిసాన్ మోర్చా నాయకులు రేఖ పాపయ్య,బూత్ అధ్యక్షులు తొర్పునూరి దయాకర్, మార్గం వెంకటేష్, మిర్యాల సంతోష్ కమిటీ సభ్యులు అంతటి రాజేష్, ఆనగంటి మహేందర్, బోడిగే శివ, ఆనగంటి వంశీ, రేఖ వెంకటేష్, బాతరాజు మణికంఠ పాల్గొన్నారు.



***మర్రిగూడ :*** నవరాత్రులు పూజలు అందుకుని గణనాథుడి విగ్రహ ప్రతిమలను ఘనంగా శోభ యాత్రలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో భక్తులు భారీగా చేరుకుని లడ్డు, కలశం వేలంపాటలో చురుకుగా పాల్గొన్నారు. డీజే చప్పులు బ్యాండ్ చప్పుల నడుమ వయసుతో సంబంధం లేకుండా భక్తులు వినాయకుడి శోభాయాత్రలో నిమగ్నమయ్యారు. తమ ఇష్ట దైవమైన లంబోదరుడికి నవరాత్రులు పూజలు చేసిన చిన్నారులు గణేష్ శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గణేష్ ప్రతిమ ముందు డీజే చెప్పుల మధ్య చిన్నారుల ఆటలను చూడడానికి జనాలు తరలివచ్చారు.

***యాదగిరిగుట్ట :*** గుట్ట పట్టణంలోని పాత గుండ్లపల్లి ప్రాంతంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడిని సోమవారం ఉదయం గంగమ్మ చెంతకు చేర్చడం జరిగింది. శోభాయాత్రను డీజే, బ్యాండు, డాన్సుల నడుమ కాకుండా అత్యంత పవిత్ర వాతావరణంలో మన హిందూ సంస్కృతి, సాంప్రదాయం ప్రతిబింబించేలా... భక్తి బావం ఉట్టిపడేలా.. భజన సంకీర్తనల నడుమ గణేశుడు ఊరేగింపు కొనసాగింది.



***భువనగిరి :*** భువనగిరి పట్టణంలోని కుమ్మరివాడలో శ్రీ స్వయంభు వరసిద్ది



వినాయక గణేష్ నిమజ్జనంనకు భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,వార్డు కౌన్సిలర్ వడిచర్ల కృష్ణ పాల్గోన్ని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భోభాయాత్రను ప్రారంబించారు.ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి,తాడూరి చంద్రయ్య,తాడూరి కిష్టయ్య,తాడూరి నర్సింహ,తాడూరి శ్రీనివాస్,తాడూరి బాలకృష్ణ,తాడూరి మల్లేశం,తాడూరి అంజయ్య,తాడూరి మహేష్,తాడూరి శ్రీను .మదు తదితరులు పాల్గోన్నారు.

***ఓల్డ్ సిటీ వినాయకుని లడ్డు వేలంపాటలో లడ్డు దక్కించుకున్న నాగం***

***నల్గొండ టౌన్ :*** నల్గొండ పాతబస్తీ హనుమాన్‌నగర్ ఒకటో నంబర్ వినాయక



లడ్డూ రూ.13.50 లక్షల వేలం పలికింది. బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి వినాయక లడ్డూను కైవసం చేసుకున్నారు. కాగా గతేడాది పాతబస్తీ ఒకటో నంబర్ వినాయక లడ్డూ వేలం రూ.36 లక్షలు పలికింది.



***తుర్కపల్లి :*** గంధమల్ల గ్రామంలోని పెద్దమ్మ గడ్డ గణపతి వద్ద అన్నదాన కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాప కనకయ్య, శాప శ్రీశైలం, సాగర్ల ప్రవీణ్, కలకుంట్ల శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

***చిట్టి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులకు సన్మానం***

***చింతపల్లి :*** చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని చిట్టి గణేష్



అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వేద బ్రాహ్మణులు నాగభట్ల. పవన్ కుమార్ శర్మ పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, ఊరే లక్ష్మణ్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, మద్దేల కృష్ణ, అసోసియేషన్ సభ్యులు, తొమ్మిదవ మాజీ వార్డ్ నెంబర్ మామిడి మాదవి పరమేష్ గౌడ్, తెలంగాణ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డగొని పెద్దయ్య, మాజీ 10 వ వార్డు నెంబర్ దయాకర్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ నాయకులు మదార్ తదితరులు ఉన్నారు. పూజ అనంతరము సాయంత్రము వినాయకుని పురవీధుల గుండా ఊరేగించుకుంటూ నిమజ్జనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చిట్టి గణేష్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.

చింతపల్లి మండలం గడియ గౌరారం అమ్మవారి గుడి దగ్గర



ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన శోభాయాత్ర సోమవారం సాంప్రదాయ పద్ధతిలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు, మహిళలు ప్రత్యేక నృత్య ప్రదర్శనతో ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు దేవాలయాలు, కాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణనాథులను తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జన కార్య క్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఊజ్జిని నరేందర్ రావు, కంబాలపల్లి. గిరి, గుణమోని జంగయ్య, ఆదిరాల కృష్ణయ్య, వనము యాదగిరి, దాసపత్రి గోవర్ధన్, గోపాల్, వేణు, వెంకటనర్సింహా రావు, ప్రభాకర్, సంతోష్ రావు, సైదులు యాదవ్, గిరి, గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రఘురామా రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో స్వర్ణకారుల సంఘం, పద్మశాలి సంఘం, చిట్టి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. బాణసంచా కాలుస్తూ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. అదేవిధంగా వివిధ మండపాల వద్ద నాయకులను, దాతలను సన్మానించి అన్నదానాలు,, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో చిట్టి గణేష్ అసోసియేషన్ సభ్యులు వారి గజమాలతో ఊరేగింపు చేసుకుంటూ వచ్చి గణపతిని అలంకరించారు. చిట్టి గణేష్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు. మామిడి మాధవి పరమేష్ గౌడ్, రెడ్డగొని. పెద్దయ్య, రాచమల్ల.రమేష్, మన్న దామోదర్ ,రాఘవేంద్ర కుటుంబ సభ్యులు, వాస అంజయ్య దంపతులు, పాలకూర. లక్ష్మమ్మ వెంకటయ్య, నేనావత్. రాములు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

***మునుగోడు :*** మండలంలోని గూడపూర్ గ్రామంలో భక్తాంజనేయ స్వామి గుడి



ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించి సోమవారం గణేష్ శోభాయాత్ర ను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన మావిళ్ళ శివ రూ.25,500/- పాట పాడి లడ్డు దక్కించుకున్నారు. ఈ శోభ యాత్రలో కంకణాల వెంక రెడ్డి, కంభంపాటి నరసింహ, దెందే మల్లేశం, శ్రీరంగం, లోకేష్, చందు పాల్గొన్నారు.



***మోత్కూరు :*** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అన్నెపు వాడలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దాతలు దేవాసి లీలా రామ్ - సీతా దేవి దంపతులు, రాంజీ, తులసి రామ్, జంతారాం, శంకర్ దినేష్ సభ్యులు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మెంట నగేష్, కమిటీ సభ్యులు అన్నెపు నర్సింహా, అన్నెపు సతీష్, శ్రీరాములు, సాయి, హరీష్, ఉప్పలయ్య,భాస్కర్, ఎడ్ల మణి, అన్నెపు సత్యనారాయణ, యాకు, మత్స్యగిరి, సురేష్,గుండు శ్రీను, మందుల సురేష్, శేఖర్ చారి, రాజశేఖర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వెూతుకూర్ మండలంలోని దాచారం గ్రామంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్‌ని వద్ద నిర్వహించిన గణేశుని లడ్డు వేలంపాటలో గ్రామ మాజీ సర్పంచ్ అండెం రజిత రాజిరెడ్డి ఒక లక్ష 110 రూపాయలకు వినాయక లడ్డును దక్కించుకున్నారు.



సూర్య



# అమీర్ అలీ ఫౌండేషన్ పేషెంట్‌కి బ్రెడ్ పండ్లు పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : మిలాద్ ఉన్ నబీ సందర్బంగా అమీర్‌అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూత గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషెంట్ కి బ్రెడ్ పండ్లపంపిణి కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు బాబొద్దిన్ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ రోజున మహమ్మద్ ప్రవక్త త్యాగం భోధన దాతృత్వం గురించి స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో అందరు నడవాలని శక్తివంతమైన మోటివేటర్‌గా ఆయన సేవలని కొనసాగిస్తూ నిరాశ్రయులైన వృద్ధులకు ఆనారోగ్యంతో భాదపడుతున్న కుటుంబాలకి చేయూత ఇస్తూన్న అమీర్‌అలీ ఫౌండేషన్ సేవలు ఆదర్శం అన్నారు. అనుముల మండలం మధారిగూడేం గ్రామనికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్‌అలీ తనవంతు భాద్యత గా సమాజసేవలో పాల్గొంటూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం అని ఖాజమైనుద్దిన్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషెంట్స్‌కి బ్రెడ్ పండ్లపంపిణి కార్యక్రమం నిర్వహించడం ఆనారోగ్యంతో భాదపడుతున్న ఒక కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అభినందనీయం అని గౌస్ బాబ అన్నారు. అమీర్‌అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్‌అలీ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ ఏ మతం చేప్పినా పేదవారి ఆకలి నిరాశ్రయులైన వారిపట్ల జాలి కరుణ తో ఉండాలని చెబుతుంది మన పూర్వం వచ్చిన ప్రవక్తలు చూపిన ప్రార్ధన దయాగుణం క్షమగుణం ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

***యాదగిరిగుట్ట :*** మాసాయిపేట గ్రామంలో ఇటీవల సుంచు సురేష్ తల్లీ సుంచు



సిద్దమ్మ స్వర్గస్తులైనారు. అట్టి కుటుంబాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇట్టి కుటుంబానికి కళ్లెం విజయ జహంగీర్ తన స్వంత నిధులతో 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు యాకూబ్ అలీ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యాకూబ్, మిల్క్ చైర్మన్ ఎర్ర గుంట కిష్టయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సింగం ఎల్లయ్య, ఒగ్గు కిషన్, గౌట్టిపర్తి బాలరాజు (చిన్న), బర్ల బాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉదయ కాల విజ్ఞాపన' గొలుసు ప్రార్ధనలు

భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ఃసోమవారం ఉదయం ఆలేరు పట్టణంలోని దైవ సువార్థ సేవకుడు ఒగ్గు క్రిస్టోఫర్ గృహంలో కాటమయ్య నగర్,ఆలేరు,హెబ్రోన్ చర్చి దగ్గర ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు దేవునికి ఘనత మహిమాకరంగా ప్రార్ధనలు నిర్వహించారు అక్కడికి వచ్చిన దైవ జనులు.



# విద్య, వైద్యంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## జగన్ ధర్మ రాజు, ధర్మ సమాజ్ పార్టీ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్యం, ఉపాధి విషయంలో పూర్తి వైఫల్యం చెందాయని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 93% ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ అగ్రకులాల్లో ఉన్నటువంటి పేదల లకు ఈరోజు సరైనటువంటి విద్యా, వైద్యం ఉపాధి అందియ్యలేని పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ఆ పార్టీ నాయకులు హెచ్చరించడం జరిగింది. మరి ఈ పరిస్థితి ఇట్లాగే కొనసాగితే రాబోయే రోజులలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విద్యా, వైద్యం, ఉపాధి మీద 93 శాతం మంది ప్రజల తరఫున పోరాటం చేస్తామని ఆ పార్టీ నాయకులు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ శ్రీను మహారాజ్, కో కన్వీనర్ జగన్ మహరాజ్, మండల కన్వీనర్ మహేష్ మహారాజ్, వివిధ గ్రామాల అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## సొంత నిధులతో గణేశుని మండపానికి

# భూమి పూజ చేసిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో గల పోతరాజు దేవస్థానం వద్ద గణేశుని మండపాన్ని సొంత నిధులతో డిసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నెలకొల్పిన గణేశుని విగ్రహాల నిమజ్జన ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలను విరాళంగా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, నరసింహ, దామెర అంజయ్య, బుర్ర శ్రీశైలం, వేముల ఎట్టయ్య, శ్రీకర్, ఎర్ర సాయి, మాటూరి సాయి, ఎర్ర శ్రీను, బాసాని శ్రీనివాస్, మర్రి ముత్యాలు, మారగోని శ్రీను, మచ్చ గిరి, సంపత్, ఉదేష్, రేవంత్, అచ్చయ్య పాల్గొన్నారు.

# గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకటేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని స్వాముల వారి లింగోటం గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర శివాలయం కాలనీలో నెలకొల్పిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం కాలనీకి చెందిన సీకీలా మెట్ల వెంకటేశం కలమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి మాట్లాడుతూ గ్రామ ప్రజలు కాలనీవాసులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం శ్రీ విఘ్నేశ్వర శివాలయం కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర అసోసియేషన్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల సందర్శనను జయప్రదం చేయండి




వలిగొండ, మేజర్‌న్యూస్ : వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలో నేడు జరుగు సాయుధ పోరాట కేంద్రాల సందర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో కోరారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రాల్లో అమరుల స్థూపాలను,కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల పరిధిలోని పహిల్వాన్ పురం,రెడ్ల రేపాక పులిగిల్ల, సుంకిశాల గ్రామాల్లో జరిగే సభల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌తో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, గ్రామశాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# లయన్స్‌క్లబ్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ నల్గొండ భవనంలో ఆదివారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పోలీస్ లైన్స్ పాఠశాల 1982-1990 బ్యాచ్ లకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. తుఫాన్ ప్రభావంతో ఒకవైపు భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ.. ఒక నెల క్రితమే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవాలని, నాలుగు దశాబ్దాల నాటి విద్యార్థులందరూ ఏకాభిప్రాయంతో ఈరోజు (ఆదివారం) నల్గొండ జిల్లా కేంద్రంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అందరూ ఒకే చోట కలవడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు మధురాస్మతులను గుర్తు చేసుకున్నారు. పోలీస్ లైన్స్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాటి తమ గురువులను గౌరవంగా ఆత్మీయంగా పలకరించి ఘనంగా సన్మానించి, గురువుల పట్ల తమకున్న ఆప్యాయత, మర్యాదలను కనబరుస్తూ.. తమ వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ గురువుల పట్ల ఉంటాయని పేర్కొంటూ మెమొంటోలను అందజేసి సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 40 సంవత్సరాలు నాటి జ్ఞాపకాలను, వివరాలను నెమరు చేసుకుంటూ.. ఆనందంగా గడిపారు. గురువుల సైతం తమ శిష్యుల కుటుంబ వివరాలు ఉద్యోగం, పిల్లల విద్య, ఉద్యోగం, అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా అందరం ఒకే తాటిపై వచ్చి తమ వంతు సహకారాలతో చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు (గురువులు) గోపిరెడ్డి, మోహన్ రెడ్డి, సత్యవతి తుపాటు పూర్వ విద్యార్థులు రావుల శ్రీనివాస్ రెడ్డి నసీమునిసా బేగం, శ్రీదేవి, మంజుల, భాగ్య, సుహాసిని, అనురాధ, మల్లమ్మ, మీనా పౌల్, జ్యోతి, పుష్పలత, ప్రదీప్, చెరుపల్లి శ్రీనివాస్, గోపి, నరేందర్, పాపయ్య,ప్రసాద్, నాగార్జున, సైదులు, రహీంఖాన్, నూరుద్దీన్, శ్యాం, శ్రీనివాస్ రెడ్డి, గురు స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

# గణేశునికి ప్రత్యేక పూజలు అన్నదానాలు నిమజ్జన కార్యక్రమాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నెలకొల్పిన వినాయకునికి సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేసి నిమజ్జనం కార్యక్రమం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పున్న సత్తయ్య, మస్నా సత్యనారాయణ ముత్యాలు గడ్డం ఆంజనేయులు జగదీశ్వర్ ఎలక్ట్రానిక్స్ శ్రీనివాస్, అయోధ్య శ్రీను, దువ్వ శీను, సత్యనారాయణ, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# నల్గొండ పట్టణంలోని పలుచోట్ల వినాయకుని నిమజ్జనాలు



సూర్య నగర కాలనీ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో కోలాటాలతో నృత్యం చేస్తున్న మహిళలు



విద్యానగర్ కాలనీ పార్కులో గణనాథుని లడ్డు ప్రసాదం వేలం పాటలో కాలనీవాసులు నరసింహ లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు





గడియారం సెంటర్లో నిమజ్జనానికి తీసుకువెళుతున్న గణనాథులు



లూనా పై నిమజ్జనానికి తీసుకువెళుతున్న దృశ్యం





నల్లగొండ పట్టణంలోని వానగల్ బైపాస్ రోడ్డులో గల వల్లభ చెరువులో గణనాథుడుని నిమర్జనం చేస్తున్న దృశ్యం

## సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

### సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి. సత్యం ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా సెప్టెంబర్ 13 నుంచి 16 వరకు పోరాటాలలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ నాటి చరిత్రను నేటి తరానికి తెలియజేయడానికి చేస్తున్న జాతర లో భాగంగా 4వ రోజు మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని. యాదగిరిరావు, సిపిఐ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోరాట వారోత్సవాలకు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి. సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్ధ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీకి తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని. యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా .దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె .నర్సింహా, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్. అంజయ నాయక్, మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని. యుగంధర్ రావు, సిపిఐ కౌన్సిల్ సభ్యులు తూం. బుచ్చిరెడ్డి, దేపా .సుదర్శన్ రెడ్డి, శ్రీరామదాసు. కనకాచారి, నూనె రామస్వామి, బోల్లె. శైలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చేల్లం .పాండురంగారావు, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, శేఖరాచారి, బుచ్చయ్య, నర్సింహా, శ్రీరాములు, రైతు సంఘం జిల్లా నాయకులు పల్లా. రంగారెడ్డి, నాగవరం .వెంకటేశ్వర్ రావు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ .శంశోద్దీన్, కొలుకులపల్లి .కొండల్, కాటేపాక .మహేష్ సిపిఐ మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు,శాఖా కార్యదర్శులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణ శర్మ మృతి పట్ల సంతాపం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పండితుడు పారునంది వెంకటరమణ శర్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. పురోహితుడు వెంకటరమణ శర్మ మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు నివాళి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని ముశిపట్ల గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై దామోదర్ రెడ్డి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపానికి జెండా ఎగరవేస్తారు. సెప్టెంబర్ 17 పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, నేర్లకంటి సత్తయ్య, నేర్లకంటి మత్స్యగిరి, సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నర్సింహా, పులకరం మల్లేష్, మేరుగు యాదగిరి, తాడూరు లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలదున్ నబీ వేడుకలు

గుండాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జమే మస్జిద్‌లో సోమవారం ఘనంగా మిలదున్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ముస్లిం మత పెద్ద ఎండి. శబోధిన్ మాట్లాడుతూ నబీ మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సంధర్భంగా మిలదున్ నబీ పండుగగా జరుపుకుంటాం అన్నారు. ఈ సందర్భంగా ఒక్కరి నొకరు ఆలింగనం చేస్కుంటూ మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు ఎండి షర్ఫోధిన్ మైనార్టీ సభ్యులు ఎండిఅన్వర్ బురాన్ యాకూబ్ అబ్బాస్ నమాజ్ ఖలీద్ ఫజల్ ఉస్మాన్ నూరు ఇర్ఫాన్ సునేద్ పాల్గొన్నారు.



# నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి పోలీస్స్టేషన్ పరిధిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్న అంజయ్యనగర్లోని ఓ హోటల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23). హైదరాబాద్లో గణేశ్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి ఆమె నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, మరో ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యన గర్లోని హోటల్లో దిగారు.ఆదివారం రాత్రి భోజనం ముగించుకుని స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని విద్యార్థిని వారి వెంట వెళ్లకుండా హోటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు తిరిగి వచ్చారు. గదికి లోపలి నుంచి గడియ వేసుకుని ఎంతకీ తీయలేదు. హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

**తమ కూమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారు ...**

తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపై గచ్చిబౌలి పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మృతిపై అనుమానాలున్నాయని యువతి తండ్రి తెలిపారు. ఆమె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని చెప్పారు. ఆమె స్నేహితులు, హోటల్ సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేశారు. హోటల్లో యువతి ఉరివేసుకుని చనిపోయినట్లు సోమవారం ఉదయం 4 గంటలకు డయల్ 100కు కాల్ వచ్చిందని ఏసీపీ శ్రీకాంత్ తెలిపారు. గదిలో బీరు సీసాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. పోస్టుమార్టం తర్వాత పూర్తి విషయాలు తెలుస్తాయని చెప్పారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు.

# పద్మావతినగర్ కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సంజయ్కుమార్
- సంజయ్ని సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పద్మావతీ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని స్ఫూర్తి సేవాసమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో సంజయ్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్కుమార్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో భక్తి శ్ర ద్ధలతో ఘనంగా జరుగుతున్నాయని, ఏ కాలనీలో చూసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదానాలతో హోరెత్తుతున్నాయన్నారు. ఉత్సవాలను కాలనీల వాసులు ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో శాంతి, సహనంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందుకోసం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలని ఈ సందర్భంగా సంజయ్కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు సంతోష్కురుమ, తీగల రవీందర్రెడ్డి, ఉప్పు నరేష్, మల్లేష్ కురుమ, నర్సింహ్మారావు, విజయ్కుమార్, బాలనర్సింహ్మ, అనుముల రామక్రిష్ణారెడ్డి, రామసాయం దినేష్రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2లక్షల 66 వేలు పలికిన గ్రీన్ మెడోస్ అపార్ట్మెంట్స్ గణనాధుడి లడ్డూ

## లడ్డూని దక్కించుకున్న లోటస్ బ్లాక్ దీపిక చక్రవర్తి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃగణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని గ్రీన్ మెడోస్ అపార్టమెంట్స్ వారు ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను లోటస్ బ్లాక్ వాసి శ్రీ మతి దీపిక చక్రవర్తి 2లక్షల 66 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నాడు. వారికి గ్రీన్ మెడోస్ అపార్టమెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ దోనూరి జైపాల్ రెడ్డి, కమిటి సభ్యుల చేతుల మీదుగా లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్రెడ్డినగర్ డివిజన్ టీడీపి అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్నేత పాల్గొన్నారు. నవరాత్రులు బక్తులచే విశేష పూజలదుకున్న స్వామి వారి లడ్డూను దీపక చక్రవర్తి దక్కించుకోవడం సంతోషదాయకంగా ఉందని, గ్రీన్ మెడోస్ అపార్టమెంట్స్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.



# గణనాధుడి కృప ప్రజలందరిపై ఉండాలి

## బిఎన్రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య నిమజ్జనం కార్యక్రమంలో నవీన్ శర్మతో పాటు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ మహా గణపతిని నవ రాత్రులు నిష్టతో భక్తి శ్రద్ధలతో పూజించి ప్రశాంత వాతావరణంలో కాలనీల వాసులంతా చిన్న, పెద్ద తేడా లేకుండా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందన్నారు. భగవంతుడి కృపతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శర్మ, విష్ణువర్ధన్రెడ్డి, మధుసూదన్రెడ్డి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలమధ్య గుర్రంగూడలోని ఎస్.బి.ఆర్. కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జనం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గుర్రంగూడలోని ఎస్.బి.ఆర్. కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడికి కాలనీవాసులు ప్రత్యేకంగా వినాయకుడికి పూజలు నిర్వహించి,నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు,చిన్నారులచేత డ్యాన్సు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆదివారం రోజున రాత్రి వినాయకుడిని నిమజ్జనంకు తీసుకెళ్ళి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు ప్రదర్శించిన కోలాటాలు,నృత్యాలు అందరిని ఎంతో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ముత్యంరెడ్డి,సుజాత, శాలిని,శివకుమారి, ఆనంద్, సునీత, జి. వీరేష్,శ్రీనివాస్, వర్షిత్, పావనీ,రిత్విక్,అశ్విత్,వేదాంత, ఆర్దీష్,ఆయాన్లు మాట్లాడుతూ వినాయకుడిని పూజిస్తే,విఘ్నాలన్ని తొలగిపోతాయని,ఈలోకంలో మొట్ట మొదటి పూజలన్ని గణేషుడే అందుకుంటారన్నారు.

## వెంగళరావునగర్ మట్టి గణపయ్యకు మంగళకరంగా నిమజ్జనం



వెంగళరావునగర్, మేజర్న్యూస్: : వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని దేవాదాయ ధరర్మాదాయ శాఖ ఆదీనంలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన మట్టి గణపయ్య ప్రతిమను సోమవారం భక్తుల జయ జయ ధ్వానాల మధ్య మంగళకరంగా నిమజ్జనం చేశారు. కార్యక్రమానికి కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వినాయక మండపాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిహెచ్ ఆనంద్కుమార్గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్ఛార్జ్ సిహెచ్. ఆనంద్కుమార్గౌడ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాలను సందర్శించి,వినాయకుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆనంద్కుమార్గౌడ్ను ఘనంగా సత్కరించారు.

## 55 వేలు పలికిన సత్యసాగర్ గణనాధుడి లడ్డూ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డినగర్ డివిజన్ సత్యసాగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన గణనాధుడి లడ్డూ 55 వేల 116 రూపాయలు పలికింది. ఉత్సవాలలో భాగంగా చివరి రోజు నిర్వహించిన స్వామి వారు లడ్డూ వేలం పాటలో యం కరుణాకర్రెడ్డి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. స్వామి వారి పట్టు పంచె రాజేశ్వర్రెడ్డి 14 వేల 4 వందల రూపాయలకు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఓ.వి.ఆర్ కుమార్, బాలక్రిష్ణ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాభై పైపులు లేకపాయే మిషన్ భగీరథ నీళ్ళు రాకపాయే

**- 5 సం.లు గడుస్తున్నా సింగారం తూర్పు కాలనీ వాసులకు మిషన్ భగీరథ నీళ్ళు రాక అవస్థలు**

**- నేటికీ బిందెడు నీళ్లు పట్టుకొని మహిళలు**

**- భగీరథ నీళ్లు కావాలంటే నడి బిడ్డున ఉన్న నల్లా కాడికి వెళ్ళాల్సిందే**

**- ఎంఎల్ఏ సాబ్ కొంచం మీరైనా చొరవ తీసుకోండి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామం తూర్పు కాలనీ వాసులకు నేటికీ మిషన్ భగీరథ నీళ్ళు రాక అవస్థలు పడుతున్నారు.గత 5 సంవత్సరాలుగా నుండి బిందెడు నీళ్లను పట్టుకున్న పాపాన పోలేదని కాలనీ, వాసులు,మహిళలు వాపోతున్నారు. పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన కానీ నేటికీ మా కాలనీ వాసులు బిందెడు మిషన్ భగీరథ నీళ్ళు పట్టుకోలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు.మేము ఏమి పాపం చేశాము. మేము ఓట్లు వేయలేదా అని మదన పడుతున్నారు.మాకు ఎందుకు మిషన్ భగీరథ నీళ్ళు రావని ప్రశ్నిస్తున్నారు.ఇంకా ఎవరికి చెప్పుకోవాలి ఇంకా ఎన్ని సంవత్సరాలకు వస్తాయి అని విమర్శిస్తున్నారు. జిల్లా అధికారులు,మండల అధికారులు, మండల సర్వ సభ్య సమావేశంలో లేవనెత్తిన మా సమస్యకు పరిష్కారం లేదా అని ప్రశ్నిస్తున్నారు.మిషన్ భగీరథ నీళ్ళు కోసం వృద్దులు, వికలాంగులు, మహిళలు ప్రతి రోజూ గ్రామం నడి బోడ్డున ఉన్న ఒక్క గాను ఒక్క నల్ల దగ్గర పట్టుకొని రావాలని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒంటరి మహిళలు సంగతి ఇక సరేసరి వారి బాధలు చెప్పనక్కర్లేదు.ఇట్టి విషయంపై ప్రజావాణిలో పిర్యాదు చేశాం, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కాలనీ వాసుల సమస్య పరిష్కారం కాలేదని విమర్శలు వస్తున్నాయి.శ్వాశత పరిష్కారం కొరకు మెయిన్ ట్యాంక్ నుంచి గ్రామ పంచాయతీ దగ్గర ఉన్న లైన్ వరకు 50 పైపులు వేసినట్లయితే కాలనీ వాసులకు నీళ్లు వస్తాయని లేని పక్షంలో రావని అధికారులకు తెలుసు. కానీ ఆ యాభై పైపులకు బడ్జెట్ లేదని చెప్పడం అధికారులకు పరిపాటిగా మారింది.బడ్జెట్ ఎన్నాళ్ళుకు వస్తుంది ఎప్పుడు వస్తుంది అని కాలనీ వాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇంకా ఎన్నాళ్ళుకు మా సమస్య పరిష్కారం అవుతుందని అంటున్నారు. ఇకనైనా మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించి మిషన్ భగీరథ నీళ్ళు సమస్యను తీర్చాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

# బెల్ట్ షాపును నిర్మూలించినందుకు సన్మానం

**గ్రామాభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు**

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో బెల్ట్ షాపును నిర్మూలించిన నిర్వాహకురాలకు సోమవారం మునుగోడు ఎంఎల్ఏ



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆదేశాల మేరకు బెల్ట్ షాపులను సంపూర్ణంగా నిర్మూలించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు.బెల్ట్ షాప్ నిర్మూలించినందుకు తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యేని నిర్వాహకురాలు కోరగ వెంటనే బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆమెకు గేదెల లోను రు.లక్ష రూపాయలు మంజూరు చేయాలని ఆదేశించారు.అనంతరం వి. డి. సి సభ్యులు జమస్తాన్ పల్లి ఎక్స్ రోడ్ నుండి గుండ్లోరిగూడెం వరకు బీడీ రోడ్డును త్వరలో పనులు ప్రారంభించాలని ఎంఎల్ఏ కి వినతి పత్రం అందజేశారు.గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి వీడీసీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపిన .ఈ సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి ,విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు జంగిలి నాగరాజు, బొల్లం మహేష్, వర్రె సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

**బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే**

# వైన్‌షాప్ లైసెన్స్‌లను రద్దు చేస్తాం

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : బెల్ట్ షాపు లకు మద్యం అమ్మితే వైన్ షాప్ లైసెన్స్ లను రద్దు చేస్తాం అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైన్స్ షాపు యాజమానులను హెచ్చరించారు. సోమవారం మునుగోడు పట్టణంలోని వైన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. నకిలీ మందు అమ్ముతున్నారా అని అడిగి మద్యం బాటిల్స్ పరిశీలించారు. పక్కనే ఉన్న పర్మిట్ రూములను పరిశీలన చేశారు.పర్మిట్ రూముల్లో ఉదయాన్నే మద్యం తాగుతున్న మద్యం బాబులకు క్లాస్ తీసుకొని బయటకు పంపారు. మీరు ఉదయాన్నే ఇలా తాగుడుకు బానిసైతే కుటుంబాల పరిస్థితి ఏంటి అని వారిపై సీరియస్ అయ్యారు.ఉదయం పూట పర్మిట్ రూముల్లోకి అనుమతి ఇవ్వొద్దంటూ వైన్ షాపుల యజమానులకు హుకుం జారీ చేశారు.అధిక తాగుడును నిర్ములించడానికి ఎమ్మెల్యే మద్యం షాపుల పరిశీలనన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ లు మీర్యాల వెంకన్న, జక్కలి శ్రీను యాదవ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ముచ్చపోతుల శ్రీనివాస్ ,ఎండీ అన్వర్,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి,జాల మని, బెల్లి పూర్ణ యాదవ్ లు ఉన్నారు.

# యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాలి

**మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్**

**- ఎక్సైజ్, రోడ్లు అధికారులతో సమీక్ష సమావేశం**



మునుగోడు, మేజర్‌న్యూస్ : యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్, రోడ్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు గంజాయి, మద్యం దొరకనివ్వకుండా చూడాలన్నారు.గంజాయి బెల్ట్ షాపుల నిర్మూలనకు నయా కార్యాచరణ రూపొందించాలని కోరారు.ఇప్పటి వరకు ఇల్లీగల్ సేల్, డూప్లికేట్ లిక్కర్, గుడుంబాపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారనీ అడిగి తెలుసుకున్నారు.మద్యం షాపుల వద్ద పక్కనే ఉన్న పర్మిట్ రూముల్లో ఉదయం నుండి తాగుడు మొదలు పెడుతున్నారని,ఫర్మిట్ రూముల్లో ఉదయం పూట తాగకుండా కేవలం సాయంత్రం ఐదు గంటల నుండి మాత్రమే పర్మిట్ రూములకు అనుమతులు ఇవ్వాలని చెప్పారు.అనంతరం రోడ్లు అధికారులతో మునుగోడు మాట్లాడుతూ పట్టణంలోని రోడ్డు వెడల్పు పనులు, కచలాపురం కిష్టాపురం రోడ్డు పనులు, మునుగోడు నాంపల్లి రోడ్డు పనులు, నాంపల్లి సాగర్ రోడ్డు వరకు జరిగే పనులు, కనగల్ మాల్ రోడ్డు మరమ్మతుల పనుల పై ఈ సమావేశంలో చర్చించారు.త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ ఎక్సైజ్ సూపర్డెంట్ సంతోష్, చండూరు సీఐ కరుణ నాయక్, నాంపల్లి సీఐ నందిగామ సైదులు, చండూ ఎక్సైజ్ చేసే స్వాతిలు, నల్గొండ ఆర్ అండ్ బి ఎస్ ఈ. సత్యనారాయణ రెడ్డి, డి ఈ సుధాకర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే తన లక్ష్యం

**ప్రజా యువజన నాయకుడు**

**నకేరేకంటి మురళి కృష్ణ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాభివృద్ధి తన లక్ష్యం అని ప్రజా యువజన నాయకుడు నకేరేకంటి మురళి కృష్ణ అన్నారు.మండలంలోని సోలిపురం గ్రామం గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి రాకపోకలు బంద్ అయినాయి.ఇట్టి విషయం ఆ గ్రామ ప్రజలు సమస్యలను, ఇబ్బందులను అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం వల్ల ప్రయోజనం లేదని విషయం తెలుసుకున్న ఆయన సోమవారం తన సొంత ఖర్చులతో వాగులో తాత్కాలికంగా గుణలు ఏర్పాటు చేశారు.అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా ఊరిలో బోళా శంకర యూత్,వినాయక యూత్, శివాజీ యూత్, ఎస్సీ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు సుమారు రూ. 1,00,000 పైగా దాతగా లడ్డు దాత నిలిచిన ఖర్చుచేసి గ్రామ ప్రజల నుండి ప్రశంసలు పొందాడు.రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం తన శక్తి సామర్థ్యం మేరకు పోరాడుతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చి భరోసా కల్పించారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

**తెలంగాణ సాయుధ పోరాటం**

**విమోచన గురించి**

# నేటి తరానికి తెలియాలి

గుండాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాటం విమోచన కోసం ఎంతోమంది ప్రాణాలు త్యాగం చేశారని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గో ద. శ్రీరాములు అన్నాడు సోమవారం సుద్దాల గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ భాగంగా సుద్దాల హనుమంతు స్తూపం నుండి బైక్ ర్యాలీ నీ ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం విమోచన గురించి పాఠ్య పుస్తకాల్లో ఈ అంశాన్ని చేర్చాలని అన్నారు దేశ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ విమోచన గురించి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు కమ్యూనిస్టుల పోరాటంతోనే నైజాం దొరల తిరుగుబాటు తో ఈ ప్రాంతం విముక్తి పొందిందని ఇందులో భాగంగా ఈ ప్రాంతం నేటికి కూడా అభివృద్ధికి నోచుకోలేదని ఈ ప్రాంతంలో చాలా సమస్యలు ఉన్నాయని అందులో భాగంగా బునాది గాని కాలువ 100 కోట్లు నిధులు కేటాయించి సాగునీరు అందించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అన్నారు నవాపేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని ఈ ప్రాంత రహదారులు అనుకూలంగా లేక వర్షాలు వస్తే ఎక్కడికక్కడే రోడ్లు తమ్మించిపోతున్నాయని నిధులు కేటాయించి ఈ ప్రాంత ఎమ్మెల్యేలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కుసుమని హరిచంద్ర మాజీ జెడ్పిటిసి గడ్డమీద పండరి గుండాల మండల సిపిఐ పార్టీ కార్యదర్శ అనంతుల రామచంద్రయ్య వెంకటేష్ సత్యనారాయణ సత్యనారాయణ చారి కొమురయ్య ఏసోబు శ్రీను తదితరులు ఉన్నారు.

సూర్య



# పాడి పంటలు, సిరి సంపదలతో ప్రజలు సుఖంగా వుండాలి

## గణేష్ ఉత్సవాల్లో, పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; దేవరకొండ నియెజకవర్గ ప్రజల ందరు సుఖ సంతోషాలతో సిరి సంపదలతో సంతోషంగా వుండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సోమవారం డిండి మండల పరదిలోని ఎర్రారం గ్రామంలో వినాయక పూజా ఉత్సవాల్లో, ఖానాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో అందరు సుఖంగా వుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ సం॥రం వర్షాలు బాగపడి డిండి ప్రాజేక్టు పోంగి పోర్లి పంటలకు డోకా లేకుండా వుందని, ప్రాజేక్టు క్రింద రెండు పంటలు పండే ఆవకాశాలు మెండుగా వున్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు ఆనందంగా వున్నారని అన్నారు. ప్రభుత్వం రెండు లక్షల ఋణమాపి ఎకకాలంలో చేయడంతో ఆ ఆనందం మరింత పేర్గిందని అన్నారు. ఆ యా గ్రామాల్లో జర్గిన గణేష్, పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో శోభాయాత్రలొ పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగోండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల పార్టి అధ్యక్షులు నల్లెవెల్లి రాజేష్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు దోంతినేని వెంకటేశ్వర్ రావు,దేవరకొండ మాజి మార్కేట కమిటి చేర్మేన ముక్కమాల వెంటయ్య గోవింద్, విజేందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, అంతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సాయి రతోడ్, సుబాస్ తదితరులు పాల్గోన్నారు.

# యాక్సిడెంట్ బీమా రూ॥ 10లక్షలు చెల్లించాలి

### – ఎండి ఇమ్రాన్



భువనగిరి మేజర్‌న్యూస్ః ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు యాక్సిడెంట్ అవేతే ,వారికి రూ॥10లక్షల ఎక్స్‌గ్రెసియా చెల్లించాలని ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆటో,క్యాబ్,ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహసభలను విజయవంతం చేయాలని కోరుతు గోడ పత్రికను విడుదల చేసారు. అనంతరం మాటలాడుతు ఈనెల22,23 సెప్టెంబర్ తేదిలలో కొత్తగూడెంలో జరుగు ఈ మహసభలను విజయవంతం చేయాలని కోరారు. ఇటివల తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రేస్‌పార్టీ ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ॥12వేలు,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హమీని నేటికి అమలు చేయడంలేదు అని అన్నారు. మహలక్ష్మీ పథకంలో భాగంగా స్త్రీలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిండంతో ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం కలుగుతుందన్న భావనంతో ప్రతి నెల ఆటో డ్రైవర్లకు రూ॥10వేలు ఇస్తామని అమలు చేయడం లేదు అని అన్నారు. 2019 మోటర్ వాహన చట్టంను రద్దు చేయాలని,ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టాలని,యాక్సిడెంట్ బీమీ పాలసీని రూ॥10లక్షలకు పెంచాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు పెంచన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అందుకఉఈనెల 22వ తేదిన మహసభల సందర్భంగా భారి కార్మిక ప్రదర్శన చేయాలని,ఈ బహిరంగ సభలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం సాంబశివరావు,ఏఐటీయూసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెంకటేశం తదితర రాష్ట్ర నాయకులు పాల్గోంటున్న సందర్భంగా విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సహయ కార్యదర్శి గోపగాని రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేశ్,సామల భాస్కర్,తదితరులు పాల్గోన్నారు.

# మా వడ్డేరగుడెంను ఆదుకొండి

## వడ్డేరగుడెం గ్రామస్తుల ఆవేదన





డిండి, మేజర్‌న్యూస్ ; మండల పరిదిలోని వావిల్‌కొల్ గ్రామ పంచాయితి పరిదిలోని వడ్డెర గుడెం గ్రామస్తులు తమ గుడెంను ఆదుకొవాలంటు ప్రజా ప్రతినిదులను, అదికారులను వేడుకుంటున్నారు. గత పది రోజులుగా కురిసిన వార్షల కారణంగా గ్రామంలో నీరుచేరి నివాసాలకు ఇబ్బందిగా వుందని, వార్షలు పోయిన నేటికి ఇంట్ల మద్యన నీరుచేరి ఇండ్లకు పోవడానికి ఇబ్బంది వుందని, ఇండ్లు జాలుపడి పోతున్నాయని నీటిని తోలగించి రోడ్డుమర్గాలు చేయాలని, వర్షం నీరు నిల్వ వుండకుండా కాలువల వసతి కల్పించాలని గ్రామస్తుల కొరుతున్నారు. గతంలో కాంగ్రేస్ ప్రభుత్వ కాలంలో ఇందిరమ్మ ఇండ్ల క్రింద అనేక మంది ఇండ్లు పోంది వున్నారని వాటికి నేటికి రోడ్లు వేయలేదని ఒక్క చోట మాత్రమే సిసి రోడ్డు వేయడం జర్గిందని తమ గోడు వెల్లబుచ్చారు. సోమవారం గ్రామస్తులు పత్రికల ప్రతినిదులతో తమ గ్రామగోడును వినిపించి అదికారుల, ప్రజా ప్రతినిదుల దృష్టికి పత్రికల ద్వార తీసుకురావాలని కొరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, నేటికి ఇండ్లకు ఇండ్లకు మద్య నీరు చేరి వుందని, అందువల్లా మా ఇండ్లు నష్టపోవలపి రావచ్చని నీరు నిల్వ వుండకుండ చర్యలు తీసుకొవాలని, అలాగే గ్రామంలో డ్రైనేజి వ్యస్తను రోడ్లను వేయాలని కోరారు. దేవర కొండ ఎమ్మెల్యే బాలునాయక్ మా సమస్యపై స్పందించి గ్రామ సమస్యలను పరిస్కరించాలని ఆశాబావంతో వున్నామన్నరు. గ్రామంలో దాదాపుగా 54 గడపలున్నాయి 250 పైగా జనబా వుంది. మా అవసరాలకు తగిన విదంగా సౌకర్యలు చేస్తారని గ్రామస్తులు మాజి ఎమ్‌పిటిసి ఓర్సు అంజయ్య,ఓర్సు వెంకటయ్య, బత్తుల వెంకటయ్య, ఓర్సు ముత్యాలు తదితరులు ఆశించారు. అయితే గ్రామంలో అదిక మెత్తం జనబా హైద్రాబాద్‌లోని పిల్మినగర్ ప్రాంతంలో పనలుచేసుకుంటు జీవిస్తారని, పండుగలు పబ్బాలకు, ఓట్లకు అందరు వస్తారని, ముఖ్యంగా వారి కులదైవం అయిన ఇదమ్మ పండుగకు ప్రతి ఒక్కరు వస్తారని గ్రామస్తులు వివరించారు. గ్రామంలో సిసి రోడ్లు కోన్ని వున్నా ఇంకా అవసరవం వున్న మాట వాస్తవమని ఒకటి రెండు చొట్లకు పైగా ఇండ్ల వద్ద నీరు నిల్వవుంటుందని, పనులు చేయవలసివుందని తెలిపారు. గ్రామ కార్యదర్శి వంశి తన వ్యక్తిగత పనులపై సెలవుల్లో వుండడం వల్లా అదికార సమాచారం అందలేకపోయింది. ఎది ఎమైన అదికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల విన్నపాన్ని విన, గ్రామంలో వున్న సమస్యల పరిస్కారానికి కృషి చేయాలని ఆశిదాం.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.



# సంచార జాతులకు సంక్షేమ భవవనాలను ఏర్పాటు చేయాలి



### – మందుల రవి

భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతులకు అన్ని జిల్లా హెడ్ క్వాటర్స్‌లో సంక్షేమ భవనాలను నిర్మించాలని బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి మందుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమావేశంలో మాటలాడుతు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో సంచార జాతులకు సనైన వసతులు లేవు అని,సమావేశాలు ఏర్పాటు చేసుకోవలన్న ఏలాంటి సమావేశ మందిరాలు లేవు అని,ఇతర కూలాలకు ఇచ్చినట్టే తమకు కూడ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నేటికి 9నెలలు అవుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హమీలను అమలు చేయడంలేదూ అని అన్నారు. సంచార జాతులకు 2శాతం రిజర్వేషన్లు ఇస్తామని,సంచార జాతులకు ప్రత్యేక శాఖ కేటాయిస్తామని ,ప్రత్యేక కూలాల కేటగిరిలో పరిగణలోకి తీసుకుని తమకు రూ॥2వేల కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,వాటికి చట్టబద్దత కల్పించాలని కోరారు. వాటిని సంచార జాతుల వారే ఉపయోగించుకోనేల చట్టం తీసుకురావాలని అన్నారు. తాము విద్య,ఉద్యోగ, రాజకీయ, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తపరిచినారు. గ్రామ పంచాయితిలలో,స్దానిక ఎన్నికలలో తమకు ఎలాంటి రుసుము లేకుండ చూడాలని కోరారు. ప్రతి ఒక్క బీసీలకు రూ॥2లక్షలవరకు సబ్సీడితో కూడిన రుణాలను అందించాలని కోరారు. అందుకు అవసరమైతే ప్రతి బీసీ బిడ్డ ఉద్యమాలకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# బిజెపి కార్యాలయం వద్ద ‘తెలంగాణ విమోజన దినోత్సవం’



### – చందా మహేందర్ గుప్తా

భువనగిరి, మేజర్‌న్యూస్ఃసెప్టెంబర్–17వ తేది మంగళవారం ఉదయం 9ః30 నిమిషాలకు భువనగిరి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ‘తెలంగాణ విమోచన దినోత్సవం’ సందర్భంగా జాతీయ పతాక అవిష్కరణ నిర్వహిస్తున్నట్టు అనంతరం భారత దేశ ప్రదాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు ప్పిణీ కార్యక్రమము కలదని జిల్లా ప్రదాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా తెల్పారు. అదేవిదంగా జాతీయ పతాక ఆవిష్కణకు ముక్య అతిధిగా జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర హజరౌతున్నారని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదర్శులు ఊట్కూర్ అశోక్ గౌడ్,యెన్నం శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.

# ఆక్టోబర్–6న రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన మహోత్సవం

### – బుట్టెంగారి మాధవరెడ్డి





భువనగిరి మేజర్‌న్యూస్ ః ఆక్టోబర్–6వ తేదిన హైద్రాబాద్‌లోని శిల్పాకళా వేదికలో జరిగే రెడ్డి ప్రజాప్రతినిధుల మహోత్సవ కార్యక్రమమునకు రంగారెడ్డి జిల్లా ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డిని, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డిని రెడ్డి జాగృతి మరియు జేఏసీ బృందం సన్మాన మహోత్సవానికి ఆహ్వానించడం జరిగినదని రెడ్డి జాగృతి వ్యవస్దాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి తెల్పారు.